## విఘ్నేశ్వరుని ప్రార్థన :

వందే పన్నగభూషణం । కరిముఖం వందే మహేశాత్మజం ॥
వందే వామన రూపలోకవిజయం । వందేగణానాంపతి ॥

శ్రీ శుభమస్తు

## బంధుకట్టు సూత్రములతో తయారుచేసిన

# పోలేరమ్మ కథ

1) శ్రీమత్ కైలాస పర్వతము మీద ఈశ్వరుడున్నూ పార్వతిన్ని ప్రమధ గణములతో కొలువు కూర్చుండగా పార్వతి శివునితో ఒక సంగతి అనెను. 2) ఉగ్రంలేని సమయంలో యిప్పుడీ సంగతి తమకు మనవి చేసితినని ఆమె అనెను. 3) ఆ ధర్మాత్ములయందు నిర్దయగానున్న మహాత్మా తమరు సమస్తలోకములు పరిపాలన చేయు కర్తలు. 4) ఏక విధానముతో నున్న వారైనందున తమకు తెలియని అంశములు ఏమియును లేవు. 5) భర్తతో ఆమె చెప్పినది ఏమనగా కృత, త్రేతాయ, ద్వాపర, కలి అనే ఈ నాలుగు యుగములలో వచ్చిన కలియుగము నందు స్త్రీలు మిక్కిలి పాపాత్ములున్నూ సంతానవృద్ధి లేని వారుయున్నూ కాగలరు. 6) యింకొక విశేషమేమనగా పుణ్యమిచ్చేదిన్నీ సంతాన నష్టములేనిదిన్నీ ఒక వ్రతము శెలవీయవలయునని పార్వతి ఈశ్వరుని ప్రార్థించెను. 7) పార్లాడిన భూమిమీద సాష్టాంగ నమస్కారము చేసి అధిక భక్తితో భాద్రపద బహుళ అమావాస్య రోజున స్త్రీలు చేయవలసిన పోలేరమ్మ వ్రతము యొకటి కలదు. 8) యీ ముఖ్య వ్రతము ఆ రోజున స్త్రీలు చేసినట్లయితే సమస్త దోషములు

శ్రీ ప్రకాశరాయ జ్యోతిషాలయం
తెన్నేటి ప్రకాష్ ఆదిత్యశాస్త్రి
గుడివీధి, శ్రీకాకుళం

Scanned by CamScanner

పోయి సంతాన నష్టము లేకుండా పుత్ర పౌత్రాభివృద్ధిగా సుఖంగా ఉంటారని మహేశ్వరుడు పార్వతితో చెప్పెను. 10) అవస్థలు ఆపదలు పోవునా అనియు, యీ వ్రతం యింతకుముందు ఎవరైనా చేసితిరా అనియు ఎన్ని సంవత్సరములు చేయవలసినదన్ని ఈ వ్రతం యొక్క ఫలము యింకా మరేమున్నదని ఆమె అతనిని అడిగెను. 11) యిన్నాళ్లు యిన్ని సంవత్సరములు యీ వ్రతం చేయవలసినదది చెప్పుటకు వీలులేదన్ని సంవత్సరమునకు ఒక వ్రతము చొప్పున మీద వివరించిన రోజున ప్రతీ సంవత్సరం చేయవలసినదని అతడామెకు చెప్పెను. 12) పోరాడి ఎల్లప్పుడు దరిద్ర బాధతోనున్నూ, సంతాన నష్టముతోనున్నూ, దుఃఖించుచున్న కంచీ పట్టణం నివాసుండు వీరబాహుడనే బ్రాహ్మణునికి భార్యయున్ను సాధువాణికి ఏడవ కోడలున్ను అయిన సునంద అనే చిన్నది కలదు. 13) ప్రయత్నించిన భక్తి పనులు నెరవేరునని అనుకొనుచుండగా – యింతలో పోలేరమావాశ్యా వచ్చింది. 14) ఆ గణనాధుని తలంచి ఆ రోజున ప్రాతఃకాలమున లేచి స్నానము చేసి శుచియైన వస్త్రములు ధరించి ఉపవాసముండి సాయంకాలమందు పౌరోహితునికి పిలిచి పోలేరమ్మ వ్రతం శ్రద్ధగా చేసి కథ విని కథాక్షితలు శిరస్సున వేసుకొని తోరము ధరించి నందున అంతకు పూర్వకాలముందే దరిద్రము పోయి పోలేరమ్మ కటాక్షము చేత సమస్తమైన సంపదలు పొంది ఆమెకు ఏడుగురు కుమారుళ్ళు కలిగి సౌఖ్యముగా కొంత కాలముండెను. 15) యీ పట్టుదలతో మరికొన్ని దినములు గడచిన పిమ్మట భాగ్యమెక్కువగుట వల్ల తోరము యందు తృణీకరించి ఆ తోరము తీసి పారవేసెను. 16) కోట్నాలకోట్లు, లోకులు చేస్తున్న వ్రతమునకు

Scanned by CamScanner

ఆక్షేపించిన సునంద అనే ఏడవ కోడలు యీ ప్రకారం జరిపించినందున పోలేరమ్మకు నైవేద్యం చేసిన పాలారది పప్పారది ఏడు కూరలు పులుసు ఏడు పుల్లగుమ్మ డాకులతో నుంచిన పదార్థము లేమియును పుచ్చుకోవడం మానివేసినది: 17) వ్యయ ప్రయాసము పోలేరమ్మకు చేసి, వ్రతోల్లంఘున చేయుట వల్ల మొదటినుండే ధనము పోయి మళ్ళీ దరిద్రమును పొందుచుండెను. 18) నాకు యిటువంటి అల్లరి చేసినావని పోలేరమ్మ అని చాలాకోపము తెచ్చుకొనెను. బాగా కోపము తెచ్చుకొనిన పోలేరమ్మ సునంద యొక్క ఏడుగురు కుమారులకు సంవత్సరమునకు ఒక కుమారుడు చొప్పున మరణము నొందించెను. 20) కరుణ లేకుండా పోలేరమ్మ ప్రతి సంవత్సరం భాద్రపద బహుళ అమావాస్య లోపున యీ పిల్లవాళ్ళకు మృతినొందిస్తు యుండెను. 21) యిటువంటి మరణము చూచి, ఆమె తోటికోడండ్రున్ను, గ్రామస్తులున్ను, భార్యభర్తలతో దుఃఖమును పొందుచూ, వ్రతమును మానివేసిరి. 22) ఇతరులున్ను, తోటికోడండ్రున్ను తిట్టిన తిట్లకు సహింపలేక పోవుట వల్లన్ను యీ ప్రకారం ఏడు సంవత్సరములు పుత్రుల మరణ దుఃఖములు పొందుచున్నందు వలనను, ఏడవ సంవత్సరములో వచ్చిన పోలేరమావాస్య రోజున కుర్రవానిని ఉయ్యాలలో వుంచి, అందరితోను వ్రతం చేయుట నారంభించింది. 23) ఆమెను దూషించిన ఆమె తోటికోడండ్రు మొదలగు వారికి బ్రతిమలుకొని చెప్పినదేమనగా – మీకేమి దుఃఖము లేదనిన్ని నాకు దుఃఖము వున్నప్పటికి నేను ఈ రోజున పోలేరమ్మ వ్రతం మళ్ళీ చేస్తానని చెప్పి ఆందరితో కలసి సునంద కూడా వ్రతం చేసి పూర్తిఅయిన పిమ్మట నిశిధరాత్రి అయిన తర్వాత భార్యా

శ్రీ ప్రకాశరాయ జ్యోతిషాలయం
తెన్నేటి ప్రకాష్ ఆదిత్యశాస్త్రి
గుడివీధి, శ్రీకాకుళం

Scanned by CamScanner

భర్తలిద్దరు వారలయొక్క చనిపోయిన కుర్రవానిని పట్టుకొని తీసుకొని స్మశానమునకు వెళ్ళుచుండగా మధ్యమార్గములో గాలి వర్షము వల్ల చాలబాధపడి ఎక్కడ నుండుటకు స్థలం లేనందున ఆ సమీపమునందున పోలేరమ్మ వనం చూచి ఆ వనంలోనికి వెళ్ళిరి. 24) నావనమిట్టి నరకంపు కొట్టుట కారణమేమని పోలేరమ్మ వచ్చి పరీక్షించగా – యీ దంపతులిద్దరు కనబడిరి. 25) మీ దపంతులిద్దరు యింత రాత్రి సమయంలో నా వనంలో మీరుండుట కారణమేమని అడిగెను. 26) వారావదంతట తెలిసిన సంగతులన్నీ ఏడు సంవత్సరముల నుండి వారియొక్క ఏడుగురు కుర్రవాళ్లు మృతి చెందిన వృత్తాంతమంతయున్నూ పోలేరమ్మతో చెప్పిరి. 27) పోలేరమ్మతో వీరి సంగతులు చెప్పినందున ఆ తరువాత కోపగించెను. 28) నా యొక్క వ్రతముమాని, ఆపి, నాకు నిరాకరించిన పాపాత్ములై నందున మీకు అటువంటి దుఃఖ కష్టములు వచ్చినవని పోలేరమ్మ చెప్పెను. 29) యీ దంపతులిద్దరు కౌఫీనములవంటి వస్త్రములతోనుండి చాలా ఘోషపెట్టి, పోలేరమ్మను ప్రార్థించగా పోలేరమ్మకు దయ కలిగింది. 30) ఆ పోలేరమ్మ తన కథ సమాప్తిగా చెప్పి కథాక్షతలు చనిపోయిన కుర్రవానిమీద వేసేసరికి ఆ కుర్రవాడు జీవించెను. 31) ఈ అక్షితలన్నీ పట్టి ఇతరులకు తెలియకుండా, వేనుకొనీ వెళ్ళవలసినదన్నీ, యింతకు ముందు చనిపోయిన పిల్లలను పాతిన స్థలములలో వేసినట్లయితే తక్కిన ఆరుగురు జీవించెదరనిన్ని, యిది లగాయతు ప్రతి సంవత్సరం నా వ్రతము చేస్తుండవలసినదనిన్ని పోలేరమ్మ చెప్పి అంతర్ధానమాయెను. 32) ఆరు గోతులమీద పోలేరమ్మ వారియొక్క ఆజ్ఞ ప్రకారం ఆ అక్షతలు వేసిన

Scanned by CamScanner

వెంటనే ఆరుగురు పిల్లలు జీవించిరి. 33) భార్యాభర్తలిద్దరు వెళ్ళి ఏడుగురు కుర్రవాళ్ళకు యింటికి తీసుకొనివచ్చిరి. 34) ఉగ్రం తగ్గించి కనికరించిన పోలేరమ్మకు ధ్యానించుచుండగా తెల్లవారిన పిమ్మట పట్టణములో నున్న వారందరున్నూ, సునంద బంధువులున్నూ ఆ పిల్లలను చూచి చాలా సంతోషించిరి. 35) వధ బందనపోవుటకు ప్రతి సంవత్సరం పోలేరమావాస్య దినమందు ఉదయం లేచి ఇల్లు కడిగి కూరలు తెచ్చి పులుసు వండి పాలారది పప్పారది పుల్లగుమ్మడి ఆకులలో వుంచి పోలేరమ్మకు నివేదన చేసి కథ విని కథాక్షతలు శిరస్సునందుంచుకొని పోలేరమ్మకు సమర్పించిన పదార్థములు పుచ్చుకొని పుత్ర పౌత్రాభివృద్ధిగా నున్నూ, ధన, కనక, వస్తు, వాహన సమృద్ధితో సుఖముగా నుండిరి. 36) ఏక మనస్సుతో ఈశ్వరుడు యీ సంగతులు యావత్తు పార్వతితో చెప్పెను. 37) వార్తలన్నీ తెలుసుకొని అంతటను బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర అనే నాలుగు వర్ణములవారు యీ వ్రతము చేసిరి. 38) కలి యుగములో యీ రోజున యీ వ్రతము అందరు చేసిరి. 39) బద్దకించ కుండా యీ వ్రతము చేసినవారు పుత్ర పౌత్రాభివృద్ధిగా, పాడిపంటలు కలిగి సుఖముగా నుందురు. 40) మీరు కూడా యీ రోజున పోలేరమ్మ వ్రతము చేసిరి. 41) వ్రతమును వ్రతమును ఈ పోలేరమ్మ వ్రత కథ నలుబదొక వాక్యములతో పూర్తి అయినది. ఈ కథ సంపూర్ణం.

శ్రీ శ్రీ శ్రీ

Scanned by CamScanner